# చిట్టిగాడు

కావలిపాటి విజయలక్ష్మి



సత్యవతి గబగబా గిన్నెలు కడుగుతూంది.

ఇవాళ నేను ఊరు వెళ్ళటం ఆమెకు సుతరామూ ఇష్టం లేదు. ఆమెకు ఇష్టం లేదని నేను ప్రయాణం వదలచుకోలేదు. పది మందితో కలిసి వేసుకున్న ప్రోగ్రాం అది. ఎలా మానేస్తాను? మా సత్యవతికి ఇష్టం లేదు నేను రాను అంటే నవ్వరూ.

"పండగకు ఎలాగూ మావాళ్ళింటికి మాడుగుల వెళ్దామనుకుంటున్నాం కదా! ఇవాళ ఎందుకండీ! ఈ ప్రయాణం పెట్టుకున్నారు దబ్బు దండగ" అంది కడిగిన గిన్నెలు మీద బోర్లిస్తూ.

"పండగకు వెళ్ళటం మానేద్దాంలే. ఇంకా ఎక్కడి పండగ! నేనేం కాశ్మీరు వెళుతున్నానా? అమెరికా వెళుతున్నానా? పక్కనున్న మాడుగుల వెళ్ళడానికి పెద్ద దబ్బు ఖర్చయి చచ్చిపోతున్నావ్" అన్నాను కోపంగా.

నా ప్రయాణం గురించి నిన్నటి నుంచీ ఆమెకూ నాకూ వాదన జరుగుతూంది. మా కొచ్చే జీతం మాకు బతకటానికే చాలని మాట నిజమే. అందులో మా పాడేరులో వరకులన్నీ ప్రియమే. కాయగూరల సంగతి సరేసరి! అయితే నాకు ప్రమోషన్లు వచ్చి పెద్ద ఉద్యోగస్థుణ్ణయి రెండు చేతులా సంపాయించిన నాడు మా ఆవిడ నా వినోద ఖర్చులకు అనుమతి ఇస్తుందేమో కాని కనుచూపు మేరలో నాకు ప్రమోషన్ వచ్చే సూచనలు లేవు. గానుగెద్దు జీవితం. ఈ ఊర్లో ఓ సినిమా లేదు. సరదా లేదు. బుర్ర మొద్దుబారి పిచ్చెక్కేట్టవుతుందిఒక్కోసారి. ఆమె ఎన్ని నణిగినా నా నిర్ణయం మార్చుకోదలచుకోలేదు.

"ఈ వర్షాల్లో ప్రయాణమేమిటండీ!" అంది మళ్ళీ సత్యవతి.

"దిగువున వర్షాలు లేవు. మన ప్రారబ్ధం కొద్దీ ఇక్కడే ఈ వర్షాల జోరు ముయ్యి. మరేం మాట్లాడకు" అన్నాను.

ఆమె మరేమీ మాట్లాడలేదు. ఉదయమ్నుంచి చిరచిరలాడుతున్నదల్లా ఉదాసీనంగా ఉండిపోయింది. ఉదయం వెళ్ళి సాయంత్రానికి వచ్చెయ్యటం మన అయితే పాతిక రూపాయల ఖర్చు. మిత్రుడు పిలిచాడు వీధిలోంచే. ఒరే త్వరగా బస్సు వచ్చేస్తుంది అని ఇంట్లోంచి బయటపడ్డాను.

ముందే సీట్లకు చెప్పాం కనుక అందరం కూర్చున్నాం బస్సులో. సన్నని చలిగాలి, చిన్న తుంపర, మా శరీరాలు చలిగాలికి అలవాటు పడిపోయాయి. ముందు మాడుగుల చూసి వడ్డాది వెళ్దామా? లేక వడ్డాది తిన్నగా వెళ్ళిపోయి మాడుగుల వెళ్దామా? చర్చ.

చివరికి టిక్కెట్లు మడుగులకే తీసుకున్నాం. నమస్కారం బాబూ.. గజిబిజిగా ఉన్న నా ఆలోచనల చెదిరి పేసిందాగొంతు.

గజం పక్కకు నిల్చున్న పడాలు అతని వెనుకే ఒదిగి నిల్చున్న లక్ష్మి. వీరిద్దరూ ఎక్కడికి వెళుతున్నారు చెప్మా అని మనసులోనే అనుకుని "బాగున్నావా! ఎక్కడికి ప్రయాణం?" నవ్వుతూ ప్రశ్నించాను.

"మాడుగుల" అన్నాడు పడాలు. "లక్ష్మి నువ్వెక్కడికి?" అడిగాను. లక్ష్మి మా ఇంట్లో పనిచేసేది మేమా ఊరు వెళ్ళిన కొత్తల్లో. తర్వాత పెళ్ళి అయి అత్తవారింటికి వెళ్ళిపోయింది. ఆమె అత్తవారి ఊరు కూడా మా ఊరి దగ్గర ఊర్లోనే, అసలు మేముండే పాడేరే నాలుగు ఊళ్ళ కలయిక, ఇప్పుడీమె ఒక్కతే ప్రయాణం చేస్తుందా? అనే సందేహం వచ్చి. "నీతో ఎవరు వస్తున్నారు?" ప్రశ్నించాను అప్రయత్నంగా.

"నేను ఒక్కతెనే," అని కిసుక్కున నవ్వింది. పడాలు ఆమెను మోచేతితో పొడిచాడు. 'ఇది వీడితో లేచిపోవటం లేదు కదా!' అనే ఆలోచన వచ్చేసరికి లక్ష్మి మీద జాలి వేసింది. పడాలు పచ్చి తాగుబోతు. వాడికి పెళ్ళాం ఇద్దరు పిల్లలూ ఉన్నారు. తాగి ప్రతి రోజూ ఆ పెళ్ళాన్ని ఈడ్చి ఈడ్చి తంతాడు. అది రోజూ మేముండే రోడ్డున జరిగే భాగోతం. దీనికితెలిసి ఎందుకు వీడిమోజులో పడింది? విచారించాను.

బస్సు కొండలు దిగుతుంది. మేఘాలూ చల్లని గాలి వెనక్కి జరిగిపోతున్నాయ్. 'గరికబంద' చెక్‌పోస్టు దగ్గర బస్సాగింది. వాతావరణంలో వెచ్చదనం, శరీరానికదో కొత్త అనుభవంలా ఉంది.

నా ఫ్రెండు 'చిట్టి' అడిగాడు కండక్టరును, "ఏమండీ కండక్టరు గారూ మీ సూర్యుణ్ణి ఓసారి మా కొండమీదికిపంపించరూ!" అని.

"మా సూర్యుడు కొండ ఎక్కలేనంటున్నాడు. టపీమని జవాబిచ్చాడు కండక్టరు. అందరూ ఘొల్లున" నవ్వారు.

నిలబడ్డ పడాలు, లక్ష్మి నా ముందు సీట్లో పక్క పక్కన ఎప్పుడు కూర్చున్నారో నేను గమనించనే లేదు.

మళ్ళీ ఉషారుగా, ఎవరేం మాట్లాడుతున్నారో అర్థం కానంతగా గలగల మాట్లాడేసుకుంటున్నారు.

నువ్వేం మాట్లాడవేమిరా? డబ్బు బెంగా? మా చిట్టి నవ్వుతూ అడిగాడు.

వాడికేం ఆఫీసరు. జీతం లంచం రెండూ తింటున్నాడు. నాకెలా వస్తుంది డబ్బు! ఉత్త జీతపు రాళ్ళతో నెల వెచ్చాలన్నీ వెళ్ళబుచ్చుకోవాలి అనుకుని చిన్నగా నవ్వేశాను. మా చిట్టి నీట్‌గా డ్రస్ చేసుకొంటాడు స్లిమ్‌గా కనుపిస్తాడు. బాగా తాగుతాడట గాని నాకు తెలీదు. మా ఆఫీసుల్లో 'మద్యపానం మానండి' అనే కాయితాలు అక్కడక్కడ గోడలకు వేళ్ళాడుతూ ఉంటాయి. అది చదవటం వచ్చిన వారు ఖరీదైన మందు తాగుతారు. చదవటం రాని వారు నాటు సారా తాగుతారు, అంతే వ్యత్యాసం. ఆఫీసరు పూర్తిగా లోడయితే మోసుకెళ్ళి ఎక్కడో భద్రంగా పడుకోబెట్టి ఉపచర్యలు చేస్తారు. సాధారణ వ్యక్తి తాగి రోడ్లంట అరుస్తాడు.

"ఒరే, ఇంటి గురించీ డబ్బు గురించీ ఆలోచించి ప్రస్తుతం మన అనుభవాన్ని దూరం చేసుకోకు" హెచ్చరించాడు చిట్టి.

నిజమే అనిపించింది నాకు. నాకు ఎంతో విలువైన పాతిక రూపాయల ఖర్చుతో కొనుక్కుంటూన్న అనుభవం ఇది.

తెల్లగా పరుచుకుంటూన్న ఎండ, వెచ్చని వాతావరణం. సాపయిన రోడ్డున సాగిపోతూంది బస్సు. మధ్య మధ్య ఊర్లలో బస్ ఆగుతూంది. ప్రయాణీకులు దిగుతున్నారు, మళ్ళీ ఎక్కుతున్నారు.

మాడుగులలో బస్ ఆగింది. బిలబిలా దిగిపోయారు జనం. మేమూ దిగాము. లక్ష్మి, పడాలు దిగారు. ముందు వెంకటేశ్వరస్వామి గుడిచూద్దాం అని కొందరు, పార్థసారధి గుడికి వెళ్ళివచ్చేద్దాం అని కొందరు. పార్థసారధి కొండ మెట్లెక్కి మళ్ళీ వడ్డాది వెంకటేశ్వరస్వామి కొండమెట్లు ఎక్కగలమా! ఒకరి అనుమానం, భయం.

మరేం పర్లేదు పదండి. పార్థసా[రధి] గుడిచూద్దాం అన్నాడు చిట్టి. కొబ్బరికా[యలు] అరటి పళ్ళు కొనిపట్టుకుని పార్థసా[రధి] కొండవైపు నడిచాం కబుర్లు చెప్పుకుం[టూ].

ఊరుదాటిన తర్వాత పొలాల్లో నుయ్యి నీళ్ళు తోడుకుంటున్నారు, ఆచారి కాషాయి రంగు అంగవస్త్రం కట్టు ఆడవాళ్ళు లేరో, నూతికిరారో, మరో తెలియదుగాని దుక్కలాటి పాత బిందెతో నీళ్ళు మోస్తున్నారు ఆచారిగారు కొంచెం దూరంలో ఉన్న తన దాబా ఇంటికి. మమ్మల్ని చూస్తూనే పదండి వచ్చేస్తానిప్పుడే అన్నారు హడావుడిగా.

నూతి దగ్గర కాళ్ళు చేతులూ ముఖం కడుక్కొని బయలుదేరాం. మా నూతి నీరు దగ్గర ఆ నీరు చప్పన అనిపించింది.

వెళ్ళే దోవకు కుడిచేతివక్కన ఆచారి గారి దాబా. ఆచారిగారు నీళ్ళు మోస్తుండటం చూసిన మా చిట్టి లెక్చరుదంచేస్తున్నాడు. ఆడవాళ్ళని అదుపులో ఉంచాలని, కంట్రోల్ చెయ్యాలని, స్వేచ్ఛ విచ్చలవిడిగా ఇచ్చి వదల కూడదనీ, అలావదిలేస్తే ఆచారి గారి గతే అందరికీ పడుతుందనీ, ఇలా ఆడవాళ్ళకు స్వేచ్ఛ ఇవ్వడం వలన వచ్చే ఇబ్బందులు ఏకరువు పెడుతున్నాడు. రంగా రావుగారి ముఖం చిన్నబోయింది. ఆతని భార్య వారానికి ఓ సారి విశాఖ వెళ్ళి సినిమాలు చూసి వస్తూంటుంది. ముఖం చిట్లించుకున్నాడు. ఆతను సాయంత్రం ఐదయ్యే సరికి రాకపోతే అతని భార్య వార్ లేవదీస్తుంది, అది అందరికీ తెలుసు. ఎవరిమట్టుకు వారికే ఎగపారుతున్నాయ్ మాటలు. ప్రతి విషయానికి అడ్డు తగిలే సత్యవతిమీద నాకు కోపం వస్తూంది. ఇంటికి వెళ్ళగానే గట్టిగా బుద్ధిచెప్పాలనుకున్నాను. ఎవరేమనుకున్నా వాడిధోరణి వాడిదే.

మొదట కొండమీద గుడిచూసి గుడి చూద్దామనుకుంటున్నాం. మెట్లు ఎక్కుతూనే ఆర్చిలా పైన కొమ్మలు పెనవేసుకున్న నూరు వరహాలచెట్లు. మెట్టుకు నిల్చి వెనుతిరిగిచూస్తే ఓ సుందర దృశ్యం, ప్రకృతి చిత్రణ! ముగ్ధులమవుతున్నాం. చుట్టూకోటగోడల్లా ఎత్తైన కొండలు, మధ్య పచ్చని చెట్లు, పొలాలు. ఆమధ్యనపల్లె, పట్నమూ కాని 'మాడుగు[ల]

అలా మెట్టుమెట్టుకి తిరిగి చూసి ఆనంది స్తున్నాం.

మెట్లమలుపులో నిల్చున్నాం — కాస్సేపు అలసట. అక్కడనుంచి చూస్తే మాడుగుల అదృశ్యమైన కొండలు, పచ్చని చెట్లు, వరుస వరుసలుగా కనిపించే తాటిచెట్లు, కొండలపై నుంచి పరుగులు తీసే మేఘపంక్తులు. మళ్ళీ మెట్లెక్కి ధ్వజ స్తంభం దగ్గరలో ఉన్న మెట్లమీదనుంచి చూశాం. మాడుగుల శిధిలమౌతూన్న కోట, వాటర్ టాంకు, అమెరికన్ హాస్పిటల్ వెంకటేశ్వరాలయం. ఆ ఆలయానికి కోటనుంచి తోవ ఉందట. రాణీగారు ఆ రహస్య మార్గం గుండా వెళ్ళి స్వామిని దర్శించుకునే వారట. దూరాన కనిపిస్తూంది శివాలయం.. ప్రకృతి సౌందర్యాన్ని పరవశంగా చూస్తున్నాం.

మా చిట్టిగాడు మఠంవేసుకుని బొమ్మలా కూర్చున్నాడు. ధ్వజ స్తంభం ముందు. గుడి చుట్టూ ప్రదక్షిణంచేసి మండపంలో మఠం వేసుకుని కూర్చున్నాం. అపుడు మాకు ఏమీ కనుపించటంలేదు సంసారిక సంబంధాలు వదిలి మోక్షం ప్రాప్తించి నట్లుగా పర్వత శిఖరాలు మాత్రమే దర్శన మిస్తున్నాయి. అది పదహారు స్తంభాలమండపం.

అందరం ఆచారిగారికోసం చూస్తున్నాం. "ఆయననీళ్ళమోత అయ్యిందో లేదో! వాళ్ళావిడ తంతుంది పని పూర్తి కుండా కొండెక్కితే" మా చిట్టి జోక్ చేశాడు

అందరం నవ్వాం. రంగారావుగారు వెంకటేశ్వరుని మీద రెండుపాటలు పాడారు. శర్మ నాలుగు పద్యాలు చదివాడు. నాకేమీ రావు. వాళ్ళుపాడేపాటలూ శ్లోకాలూ వింటున్నాను. కాని లక్ష్మి, మాటలు నాకు గుర్తుకు వస్తూనే ఉన్నాయి. నా అభిప్రాయంలో లక్ష్మి మంచి అమ్మాయి. ఎందుకిలాటి పని చేస్తూంది అదే విచారం.

పదినిమిషాల తర్వాత ఆచారిగారు వచ్చారు. ఒక సిల్వరు బాల్చీతో నీళ్ళు, పువ్వులపళ్లెం పట్టుకొని గుడి తాళం చెవులు తీశాడు.

మెరిసి పోతున్నాడు పార్థ సారది మెరుపు బిళ్లల్లో తళుకు నగల్తో.

దీపారాధనచేసి అందరి గోత్రనామాలతో సహస్ర నామార్చన చేశారు. ఆచారిగారికి




ఆవాళ శనివారం చతుర్దశి కావడం మా కెంతో తృప్తి నిచ్చింది. అందరం కొన్ని నిమిషాలు ఆధాత్మిక చింతనతో గడిపాం హాయిగా.

తీర్థం ప్రసాదం తీసుకుని నెమ్మదిగా మెట్లుదిగి స్వర్ణ లింగేశ్వర ఆలయం వైపు నడిచాం. గుహలో తెల్లని పాలరాతి లింగం అందంగా ఆకర్షణీయంగా ఉంది. అర్చకుడికి చెముడు. కొబ్బరికాయ ఇచ్చి అతని చెవులో అరిచినట్టుగా గట్టిగా గోత్రనామాలు చెప్పి అభిషేకాలు చేయించుకున్నాం.

తర్వాత పగిలి శిధిలమౌతున్న గోడల మధ్య పాండవుల శిధిల శిల్పాలు—ఏ ముష్కరులు పగులగొట్టారో, ఏ శిల్పమూ పూర్తి ఆకారంలో లేదు. అవి పూర్వ వైభవంలో ఎలాశోభించాయో! అనుకున్నప్పుడు, రాజులు వారి పరిపాలనా, నాటి కాలం ఎలా ఉండేదో అనిపించింది. దిగువ గుడిలో మరీ తీర్థం ప్రసాదం తీసుకుని శివ కేశవుల దర్శనమయిపోయింది కనుక మోదమ్మగుడికి బయలుదేరాం.

అందంగా సౌమ్యంగా ఉంది అమ్మవారి విగ్రహం. అక్కడ కొబ్బరికాయ కొట్టి కుంకుమ తీసుకుని మళ్ళీ వూరివైపు నడిచాం చెరువు గట్టు నుంచి శ్మశానాల పక్కనుంచి తోవన.

ఒక శిధిలావస్థలో ఉన్న చిన్న కోట. అందులో ఏనాటి నుంచో కాపురమున్న ఓ గృహస్థు మాకు కోట చూపించాడు.

అప్పటికి గంట పన్నెండు అందరం హోటల్లోదూరాం. హోటలు ముందే బస్ స్టాండు. మేం హోటల్లోంచి ఇవతలికి వచ్చేసరికి 'పద్దాది' మీదుగా పోయే బస్సు రెడీగా ఉంది ఎక్కేశాం.

పద్దాది జంక్షన్‌లో దిగి ఊర్లోకి నడక ప్రారంభించాం. మా చిట్టిగాడు మళ్ళీ లెక్చరివ్వటం ప్రారంభించాడు. వాడి మాటలు ఇద్దరు ముగ్గురు తప్ప ఎవ్వరూ వినటంలేదు. ఎవరి మాటల్లో వాళ్ళున్నారు. మా మూర్తి గాడికి పెళ్ళామంటే గొప్ప భయం.

ఈ ప్రయాణం చెయ్యటానికి ఆమె పర్మిషను కోసం ఎంతగా తపించావురా! మూర్తీ"....అని నా భుజం మీద తట్టాడు. నాకు కొంచెం కోపం వచ్చింది. వాడు అలా అందరి మధ్యా నన్ను చిన్న బుచ్చటం కష్టమనిపించింది. నీలా నేను ఆఫీసర్నయితే ఆమె వెంటనే అంగీకరించేది. కాని....అని ఆగిపోయాను.

ఇలాటి విషయాల్లో మా ఆవిడరాజు మంచి హెల్ప్ చేస్తుందిలే. నేనంటే అస్సలు హడల్....కాదనే ధైర్యమెక్కడ? అని గలగలా నవ్వాడు.

సినిమా హాలు దగ్గర మా వాళ్ళ కాళ్ళు ఆగిపోయాయ్. మా బృందానికి మా చిట్టిగాడే లీడరు. 'ఆరాధన' మంచి పిక్చర్. చూసి పోదాం అన్నాడు. అందరూ అలాగే అన్నారు ఉత్సాహంగా. నిజానికి నాకు చూడాలనే ఉంది. నేను సినిమా చూసి చాలా కాలమైంది. అక్కడ హాలు ముందు పద్మాలు లక్ష్మి దగ్గరగా నిల్చుని నవ్వుకుంటూ ఏవో కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఒక్కసారి నిర్ఘాంతపోయినట్లయి, మరి లాభం

లేదు. ఇది పీడి వలలో పడిపోయింది అనుకున్నాను. గిరిజనుల్లో లేచిపోవటమనేది పెద్ద వింత కాదు. అంత తప్పు కాదు. కాని 'దీన్ని వాడు హింస పెడతాడే" అని బాధనిపించింది.

మాకన్నా ముందే, లక్ష్మి పడాలు సినిమా హాల్లో దూరిపోయారు. తిరిగి వచ్చేటప్పుడు వాళ్లు నాకు కనుపించలేద. తొందర తొందరగా ఊర్లోకి నడిచాం.

వడ్డాది వెంకటరమణ మూర్తి ఆలయం నిటారుగా ఉన్న మెట్లు—కొండపైకి వెళ్లే సరికి ఆయాసమొచ్చింది. పైకెక్కి చలికిలబడి కూర్చున్న మాకు దిగువ ఊరు కనిపించలేదు. సేదతీరుస్తున్నట్లు చల్లని గాలి హాయిగా వీస్తూంది, చుట్టూ విశాలమైన జాగా. ఓపక్కనుంచిచూస్తే. ఎంత సుందర దృశ్యం! పచ్చని పైరు పొలాలు, వరుస వరుసగా తాటిచెట్లు, ఊరి వైపు నడిచే గొర్రెల మందలు, బంగారు మెట్ట ఊరు. ఊరుదగ్గరరో వున్న చిన్నకొండపై ఒకేఒక తాటి చెట్టు. ఓవైపు గుబురుగా ఇంటిమీద ఇళ్లున్నట్లు కనుపించే వడ్డాది ఊరు.

ప్రదక్షిణం చేసి స్వామి! అష్టోత్తర పూజ చేయించాం. రవి అస్తమిస్తున్నాడు. చీకట్లు ముసురు కొంటున్నాయి. గబగబా మెట్లుదిగి పోయాం మెట్లకు ఇరుపక్కలా పచ్చని చెట్లు.

మేము జంక్షనుకి వచ్చేసరికి "ఐడిల్" (అనకాపల్లి నుంచి హుకుంపేట వెళ్ళేబస్సు) బస్సువచ్చేసింది. సీట్లు లేవన్నాడు కండక్టరు. "ఫర్వాలేదు నిల్చుంటాం" అన్నాం.

మాడుగులలో మళ్ళీ బస్సెక్కారు పడాలు, లక్ష్మి.

"గరిక బంద" దాటి బస్సు ఘాట్ ఎక్కింది. మళ్ళీ చల్లని వాతావరణం. చిన్న వానతుంపర. చలిగాలి.

బస్సు పాడేరు వచ్చేసరికి రాత్రి పది గంటలు దాటింది, లక్ష్మి, పడాలు విషయం వస్తూనే మాఆవిడకి చెప్పాను. ఆమె తేలిగ్గానవ్వేసి. "పీళ్ళింతే. దీనికా మొగుడు నచ్చలేదయి ఉంటుంది" అనేసింది.

"వాడు మంచివాడు కాడు లక్ష్మికిచెప్పి చూడు" అన్నాను.

"అది నామాటవింటుందేవిటి? వాడురోజు పెళ్లాన్ని ఎలాతంతున్నాడో చూసి అదివాడి వ్యామోహంలో పడిందంటే ఏమనుకోవాలి. అయినా వాళ్ళవ్యవహారాలో మన జోక్యమెందుకు? అంది.

నిజమే అనుకున్నాను నేను.

లక్ష్మి పడాలుతో వచ్చేసింది. వాడికిప్పుడు ఇద్దరుపెళ్ళాలు. నెలగడిచింది. వాడు తాగటం వాగటం మామూలే. మా ఆవిడ అంది ఓరోజు. "ఏమిటోనండి పాపంలక్ష్మి ఇప్పుడు ఏడుస్తూంది వాడు తంతున్నాడని మళ్ళీ ఎవరితోనన్నా పోతుందోఏమో! అని దాని మెడగుడికి తప్పు కట్టి పడాలు తెచ్చుకుంటే పీడికి తప్పుకట్టి మరొకడు తీసుకుపోతాడు ఆడది ఒకవస్తువుగాపరిగణింపబడుతోందన్న మాట ఆమెకు అంత మనసు,మమతానురాగాలు ఉన్నట్లు తోచదు. గిరిజనుల్లో. పసివాళ్ళయినా సరే పిల్లల్ని వదలి మరొకడితో నవ్వుతూవెళ్ళిపోవటం ఆశ్చర్యమనిపిస్తుంది

రాత్రి పదిగంటల వేళ. "నన్నెవరన్నా రక్షించండి బాబూ! దయగల తల్లులు కాపాడండి బాబూ!" స్త్రీఆర్తనాదాలు. అప్పుడే నిద్ర పట్టిన నేను తృళ్ళి పడి లేచి వీధినపడ్డాను. పడాల ఇంట్లోంచే.... అటువైపు నడిచాను.

నలుగురయిదుగురు అప్పటికే అక్కడ మూగారు. పడాలు లక్ష్మిని తాళ్ళతో కాళ్ళు చేతులు కట్టేసి కర్రతో కొడుతున్నాడు, వాడిచేతిలో కర్ర గట్టిగా పట్టుకున్నాను కాని వాడి బలంముందు నేను ఆగలేక పోయాను. మరో దెబ్బ పడింది లక్ష్మికి.

"అమ్మో." అరిచిందిలక్ష్మి. ఎక్కడనుంచి వచ్చాడో మా చిట్టిగాడు పోలీసుకానిస్టేబుల్ని వెంట బెట్టుకువచ్చాడు.

తేలిగ్గాఊపిరి పీల్చాను. వాడిని అభినందించాను. పోలీసులు పడాల్ని పట్టుకుపోయారు. లక్ష్మిఅప్పుడేపుట్టింటికిపోయింది.

వెధవ: ఆడదాన్ని అదుపులో పెట్టడం చేతగాక కొడతాడు. ఆడదాన్నయినా సరె, పిల్లలయినాసరె,ఓచూపుతో,శాసించాలి అదుపులో పెట్టాలి అంతేకాని పశువులా తిట్టడం కొట్టడం మిత్రా! ఉత్త బ్రూట్" అన్నాడు.

"ఓ చూపుతో మంత్రంవేసినట్టుమనుషుల్ని అదుపులో పెట్టడమా! ఏమో వాడు భార్యాపిల్లల్ని అలా కంట్రోల్లోఉంచాడేమో! మరి వాడితో స్నేహమే తప్ప వాడి కుటుంబంతో అంత పరిచయంలేదునాకు. వాడిపెళ్ళాం వద్దుపొడుగూ బందోబస్తుగా ఉంటుంది. పిల్లలూ ఆమె పోలికే మాచిట్టిగాడు మాత్రం కొంచెం పీలగా బలహీనంగా ఉన్నట్లు కనుపిస్తాడు మా ఆవిడకీ అతనిభార్యతో పరిచయముంది గాని స్నేహం చనువూలేవు. అందుచేతవాడి కుటుంబ విషయాలు మా కు అం త బాగా తెలియవు.

"నువ్వలానే నీ భార్యా పిల్లల్ని శాసిస్తావా?" అడిగాను అమాయకంగా.

వాడు గబగబా నవ్వేసి "మరేమిటనుకొన్నావు. మా పిల్ల వెధవలు నేను ఇంట్లో ఉన్నంతసేపూ, పుస్తకాలు ముందేసుకుని తుక్కున పేనుల్లా పడి ఉంటారనుకో. నా పెళ్ళయి ఇన్ని సంవత్సరాలయ్యింది! మా ఆవిడకి, ఇదిగో ఫలానా టిఫిను చెయ్యాని కాని, కూర చెయ్యానికాని చెప్పను నా మనసెరిగి ఆమే చేస్తుంది. అంతే. మీ ఆవిడలా సణుగుడూ, నస ఉండదు" అన్నాడు.

"నా జీతం చాలదురా! అందుకని మాకు కీచులాట లుంటాయి మరి. నువ్వు అదృష్టవంతుడివి. నీ భార్య ఏం కోరినా కొని తేగలవు అన్నాను.

"ఇప్పటి వరకు ఆమెనన్నేం కోరలేదు తెలుసా! అంతా స్ట్రిక్ట్. నేను కొన్న చీర కట్టాల్సిందే...."అన్నాడు గర్వంగా.

రెండు నిముషాల తర్వాత ఎవరింటి వైపు వాళ్ళం వెళ్ళిపోయాం. మా ఆవిడ నా రాక కోసమే ఎదురు చూస్తున్నట్లు కూచున్నట్లుంది? ఏముంది? ఏం చేశారు? అప్పెనా ఆ ఏడుపు?" ఆత్రుతగా ఆసక్తిగా ప్రశ్నించింది.

జరిగినదంతా చెప్పి, "మా చిట్టిగాడు ఎలా అయినా తెలివైన వాడు" అన్నాను.

ఆవిడ అప్పుడే ఏదో గుర్తు వచ్చినట్లు ఆగి 'అన్నట్లు అడగాలనే మరచిపోతున్నాను. పార్థసారధి గుడి పూజారికి జీతమెంతిస్తారండీ! అంత శ్రద్ధగా పూజలవీ చేయించాడన్నారు కదా!' అని అడిగింది.

"ఏమో తెలియదు. అతన్ని అడిగితే ఏం లేదు. ఉభయ దర్భలు, ఉద్ధరిణి నీళ్ళు అన్నాడు. దాని అర్థమేమిటో నాకు బోధపడలేదు" అని చెప్పాను.

ఆవిడ నవ్వి ఊరుకుంది "బాగుంది" అంది.

నెలరోజులు గడిచిపోయాయి. మా సత్యవతి అన్నట్లే లక్ష్మి మరో మనువుతో లేచిపోయినట్లు విన్నాను. జీతాలముందు మా అమ్మాయి పుట్టిన రోజు ఎవరినన్నా అప్పడిగి ఓ ఇరవై రూపాయలు ఇమ్మని వేధిస్తూంది మా సత్యవతి. నా దృష్టిలో చిట్టిగాడు మెదిలాడు. ఆ సాయంత్రం రెండుసార్లు వెళ్ళాను వాళ్లింటికి. ఇంకా ఇంటికి

రాలేదు అనే సమాధానం వ చ్చింది.

రాత్రిపదిగంటలవుతుం . చిట్టిగాడి ఇంటి వీధి వరండా మెట్లెక్కాను. ఎవరో ఎవరినో కొడుతున్నట్లు శబ్దం. మం స్తూన్నట్లు గుసగుస మాటలు. ఎవరా! ట్టిగాడు భార్యని కొడుతున్నాడా? పిల్లల్ని కొడుతున్నాడా? అనుమానం వచ్చింది. ప్రయత్నంగానే పక్కకు నడిచి, ఆశబ్దం వ స్తూన్న గదికిటికీ రెక్క ఒకటి కొంచం తెర ఉండటంవలన దానిలోంచి లోపలికి తొం చూశాను.

అంతే, నిర్ఘాంతపోయాను మ్మెరపోయాను. నా బుర్రపనిచెయ్యటం మ నేసింది రెండు మూడు క్షణాలు. నాకనుల నేను నమ్మలేకపోయాను, ఇది నిజమా, లగంటున్నానా? అనుమానంక్షణం.కలకాదు జం. నాకనులకు కనుపించే దృశ్యం ఘోర గా ఉంది.

చిట్టిగాడు పిల్లి. అతని ర్య పులి. చూడకూడదనుకుంటూనే చూస్తు న్నను వెనుదిరిగి వెళ్ళి పోవాలను కుంటూనే నిల్చున్నాను.

"మళ్ళీ తాగుతావా? త గుతావా?" చిట్టిగాడి బుగ్గ ఆమెచేతిలో సాగిపోయింది.

ఒక్కతోపుతో గోడమగుద్దుకు చతికిల బడ్డాడు చిట్టిగాడు. అతనిరెక్కపట్టి గుంజి నిలబెట్టి, "నీకు ఎన్నిసార్లు చెప్పాలేం?" ఒక పిడిగుద్దు వాడి వీపుమీద. నాకు నవ్వు, జాలి. ఆమెమీద కోపం. ఎ దుకో నా గుండె వేగంగా కొట్టుకుంటుంది.

ఆమె చేతిలో వాడి చెవి నలిగిపోతూంది "అమ్మా!"అరవబోయాడు చిట్టిగాడు. ఆమె చెయ్యి అతని నోరు మూసింది.

మరి చూడలేక పోయాను ఆచిత్రహింస. కొట్లాను చదివి నవ్వుకున్నానుగాని నిజంగా ఇలాంటి ఆడవాళ్ళుంటారని ఈ రోజు వరకూ నమ్మలేదు.

మర్నాడు వాడి బంట్రోతు బజార్లో కనుపిస్తే అడిగాను "అయ్యగారు ఇంట్లో వున్నారా?" అని.

దానికి వాడు "వళ్లనొప్పులంట ఇంట్లోనే ఉన్నరు" అన్నాడు.

వళ్ళు నొప్పులా? స్వగతంలా అన్నాను.

"అవునండి"అని కిచకిచ నవ్వాడు వా డు. వాడికీ తెల్సే ఉంటుంది ఆ ఇంటి భాగోతం. అనుకుని ఎలావున్నా ఇవ్వాళ చిట్టిగాణ్ణి చూడాలని వాడింటికెళ్లాను

"వంట్లో బాగాలేదు.ఇంట్లో ఉన్నారు రండి" ఆ ఇల్లాలు ఆహ్వానించింది. నిన్న రాత్రి భద్రకాళి రూపం దాల్చిన ఆమె ఇప్పుడు ముద్దరాలిలా కనుపించింది.

"ఏరా?" పలకరించాను చిట్టిగాణ్ణి.

"ఊ." మూలిగి, లేచి కూర్చున్నా డు.

"వంట్లో బాగోలేదా?" అడిగాను.

"అవున్రా. జలుబు, తలనెప్పి. ఒళ్ళు నెప్పులూ. నాకు పరమాన్నంపడదు మిత్రా అంటే నిన్న మా ఆవిడ బలవంతాన్న తిని పించింది. మా చిన్నదాని పుట్టినరోజు" అని మళ్ళీ వెనక్కు వాలి పడుకున్నాడు.

మా చిట్టిగాణ్ణి చూస్తూంటే నాకు నవ్వాలో ఏడవాలో తోచలేదు


మీరు మెచ్చే తాజాపుస్తకాలు వెలువడ్డాయి!



ఆశేష పాఠకులను అలరించిన ఆంధ్రజ్యోతి సీరియల్.. ప్రేమ పల్లకి
శ్రీరమణ
రు.11-50

ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో బహుమతి పొందిన నవల.. తృష్ణ
మంధా వెంకట రమణారావు
రు.20-00

మానవ మైత్రిలను సజీవ సుందరంగా ప్రతిబింబింపచేసే నవల.. దారి తప్పిన మానవుడు
వి.ఎస్. రమాదేవి
రు.11-50

నేటి సాంఘిక స్థితి గతులపై వ్యంగ్యాత్మకమైన విసుర్లు, కసుర్లు.. సంఘ పురాణం
కవనశర్మ
రు.7-50

తెలుగులో మొట్టమొదటగా పుస్తక రూపంలో వెలువడిన పేరడీల సంకలనం (బాపు వేసిన 80 బొమ్మలతో) శ్రీరమణ పేరడీలు
రు.9-00

మీరు కూడా చేసి వినోదించడానికి వీలుగా సచిత్ర వివరణలతో వందరకాల మేజిక్‌లు పొందుపరచిన మాయా వినోదం
బి.వి. పట్టాభిరామ్
రు.10-00

తెలుగువారికి మరో అపూర్వకానుక శరత్ పూర్ణిమ
జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిగారి 20 కథల సంపుటి అతి త్వరలో వస్తోంది.

కావలసిన పుస్తకాల ఖరీదులో ఒక రూపాయి తగ్గించి M.O ద్వారా పంపితే-పోస్టుఖర్చులు మేమే భరించి ఆ ఒక్క రూపాయికి వి.పి. పోస్టులో పంపగలము!

నవోదయ పబ్లిషర్స్
విజయవాడ 520002 • గుంటూరు 522002